neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03 | 19 ఆదివారం, ఏప్రిల్ 2026

NEELAGIRI VARTHA TELUGU DAILY

## పెద్దారవీడు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సైదు బాబు

**పెద్దారవీడు ఏప్రిల్ 18 నీలగిరి వార్త .**

పెద్దారవీడు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సైదుబాబు ఈ సందర్భంగా శనివారం సాయంత్రం సైదు బాబు బాధ్యతలు స్వీకరించారు.. గత 20 నెలలుగా మార్కాపురం పట్టణ ఎస్ఐ గా సైదు బాబు సమర్థవంతంగా విధులు నిర్వహించారాని ప్రజలు కొనియాడారు.... అనంతరం సైదులు బాబు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతానని అసాంఘిక కార్యక్రమాలకు చరమగీతం పాడుతానన్నారు.. సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.




# ట్రాఫిక్ పోలీసుల ఆరైవ్వ్- అలైవ్ రోడ్ భద్రతా కార్యక్రమాలు.






**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఆరైవ్యా- అలైవ్ అనే థీమ్ తో ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా భద్రత అవగాహన, అమలు కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలోని బుట్ట కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ రితీ రాజ్, ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శ్రీ హన్మంత రావు , ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేకర్ రెడ్డి , మాదాపూర్ శ్రీధర్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్రైవ్య- అలైవ్అనే థీమ్ నినాదం గమ్యస్థానానికి చేరుకోవడం" లేదా "జీవించి చేరుకోవడం" అని అర్థం. ఇది ప్రధానంగా రోడ్డు భద్రత కోసం ఉపయోగించే నినాదం. వేగం, మద్యం మత్తు, మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగే మరణాలను తగ్గించి, వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అనిపి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.సమాజంలో ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా అధికారులు సూచనలు చేస్తున్నప్పటికి 1.25 లక్షల మంది ప్రాణాలు కోల్పోయ్యారు..రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన ప్రజలు వారి కుటుంబాలను రోడ్డు పై వదిలేసి ప్రాణాలు కోల్పోయ్యారు.. ప్రతి నిత్యం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చూస్తున్నప్పటికి ప్రజల్లో మార్పు రావడం లేదు.ప్రతి రోజు రోడ్డు ప్రమాదాలు జరగడానికి చాలా కారణాలు ఉన్నాయి.. రోడ్ల పై మైనర్లు సైతం వాహనాలు నడుపుతు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.. సమాజంలో కుటుంబాల కోసం వాహనాలు నడుపుతున్న ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. సమాజంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు బాధ్యత వహించి రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయడంలో భాగస్వాములు కావాలి.. ప్రజలందరూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించడంలో ప్రజలు సైతం ముందుండాలి.. రాష్ట్రంలో రోడ్డు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారు.అంతే కాకుండా రోడ్డు సమస్యల పరిష్కారం కోసం జిహెచ్ఎంసి నిధులలో సైతం అత్యధికంగా నిధుల కేటాయింపు చేస్తున్నాం.. శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం డ్రైనేజీ, సివరేజ్, రోడ్ల విస్తరణ కోసం గతంలో పోలిస్తే చాలా నిధులు కేటాయించి పనులు పూర్తి చేసాం.. ప్రజల్లో రోడ్డు ప్రమాదాల పై అవగాహన కోసం యూత్ సహకారం ట్రాఫిక్ అధికారులకు అందిస్తాం..ప్రజలకు రోడ్డు ప్రయాణాలలో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి ప్రజలు తీసుకరావాలి.. ప్రతి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా సీరియస్ గా మానిటరింగ్ చేస్తున్నారు.. విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేసేందుకు సైతం వెనుకడకుండా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.. ప్రజలందరి భద్రత కోసం ఏర్పాటు చేసిన ఇలాంటి సమావేశంతో రోడ్డు ప్రమాదాల నివారణకు అందరు బాధ్యత వహించాలి.. అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణ ప్రసాద్, సిఐ సురేష్, సిఐ శ్రీధర్ లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చీరాల పట్టణంలో స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే ఎమ్. మాల కొండయ్య.

**చీరాల ఏప్రిల్ 18 నీలగిరి వార్త .**

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర విజన్ 2047" కార్యక్రమంలో భాగంగా ఈరోజు చీరాల పట్టణంలోని నెహ్రూ కూరగాయల మార్కెట్ నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆర్డిఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుకుందాంపర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, ఒక్కసారి ఉపయోగించి పారేస్తున్న ప్లాస్టిక్ వస్తువులు ఏళ్ల పాటు ప్రకృతిలో కరుగకుండా ఉండి, మానవజాతికి, వన్యప్రాణులకు, మరియు సముద్ర జీవరాశికి ముప్పుగా మారుతున్నాయని, ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సూచించారు. మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు.ఈ సందర్భంగా అధికారులతో కలిసి స్వచ్ఛతపై ప్రమాణం చేసి, మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెదలాలని పిలుపునిచ్చాను. మార్కెట్లో ప్లాస్టిక్ బదులు, బ్యాగులు అందజేశారు. "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్యాలను సాధించడంలో చీరాల నియోజకవర్గ ప్రజలందరూ భాగస్వాములై, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను.

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

- సమాఆనం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18నీలగిరి వార్త .**



నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చవిమర్శిం చారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేక స్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.

# మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 16.5 శాతం సబ్ కోటా ఇవ్వాల్సిందే:

### పాలాస నరేందర్ డిమాండ్

### బీసీల ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును బీసీలు ఎప్పటికీ ఒప్పుకోరు: బీసీ సాధికారిత సంఘం

### సంపూర్ణ కులగణన తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి: ప్రధాని మోదీకి విజ్ఞప్తి

### కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలి: బీసీ నేత పాలాస నరేందర్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషాన రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఖచ్చితంగా సబ్ కోటా కేటాయించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. బీసీ మహిళల ప్రాతినిధ్యం లేని బిల్లును బీసీలు ఎప్పటికీ ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల లోక్‌సభలో మహిళా బిల్లు అమలు, డీలిమిటేషన్ అంశంపై జరిగిన ఓటింగ్ గురించి ఆయన ప్రస్తావిస్తూ, అవసరమైన మెజారిటీ రాకపోవడంతో బిల్లు వీగిపోవడంపై స్పందించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతోనే విపక్షాలు అడ్డుకున్నాయని ఆయన పేర్కొన్నారు. కేవలం జనాభా లెక్కల కోసం ఎదురుచూడకుండా, బీసీలకు అన్యాయం జరగకుండా బిల్లులో మార్పులు చేయాలని కోరారు.దేశంలో 40 కోట్ల మంది బీసీ మహిళలు ఉన్నారని, వారికి 33 శాతం రిజర్వేషన్లలో 16.5 శాతం సబ్ కోటా ఇవ్వకపోవడం రాజకీయంగా తీవ్ర నష్టమని నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సమగ్రంగా కులగణన చేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి మరియు ప్రతిపక్ష నేతలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని ఆయన డిమాండ్

## స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం ఏప్రిల్ 18 నీలగిరి వార్త .**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని మార్కాపురం మండల ఎండిఓ కార్యాలయంలో మార్కాపురం, తర్లుపాడు మరియు కొనకనమిట్ల మండలాల స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ఈ పథకం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా ప్రారంభించడం జరిగింది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛ రథం ఆయా మండలాల్లోని గ్రామాలకు వెళ్లి పొడి చెత్తను సేకరించి దానికి బదులుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముగ్గురు మండలాల ఎంపీడీవోలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# వీరన్నపేట దాహార్తి తీర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి: సొంత నిధులతో బోరు బావి ఏర్పాటు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**జిల్లేడ్ చౌదరిగూడ (వీరన్నపేట):** వేసవి కాలం వేళ వీరన్నపేట గ్రామస్తుల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల విన్నపంపై ఉదారంగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, తన సొంత నిధులతో గ్రామంలో బోరు బావిని మంజూరు చేయించారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన బోరు పనుల్లో సమృద్ధిగా జలధార పడటంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేవు.?తక్షణ స్పందన.. వేగవంతమైన పరిష్కారం ?గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ కావలి సుమలత వెంకట్ రాములు మరియు గ్రామస్తులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ, వెంటనే బోర్ బండిని గ్రామానికి పంపించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. శనివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి బోర్ పనులు ప్రారంభించగా, నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.?ఎమ్మెల్సీకి ఘనంగా కృతజ్ఞతలు?ప్రజా సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి, తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి సర్పంచ్ మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు బోడంపాటి అనూష రవీందర్ రెడ్డి, జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, బాబురావు, మోహన చారి, రవినాయక్, కన్న జంగయ్య, గీత నందు మరియు బీఆర్ఎస్ నాయకులు కోనేరు నర్సింరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.?గ్రామ ఉప సర్పంచ్ పరిగి శివకుమార్, వార్డు సభ్యులు, స్థానిక యువత మరియు మహిళలు పెద్ద



సంఖ్యలో పాల్గొని ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

## - మహిళా లోకానికి 33% రిజర్వేషన్లు ఒక గొప్ప వరం

**తాండూరు, ఏప్రిల్ 18 నీలగిరి వార్త :**

బీజేపీ తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బంటారం లావణ్య భద్రేశ్వర్ తెలిపారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో చారిత్రాత్మకమని అన్నారు.బిజెపి పార్టీ శ్రేణులు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళల 33% రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కేంద్ర ప్రతిపక్ష కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల పట్ల గౌరవం లేదని, మహిళల 33 శాతం రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కేంద్రంలో ప్రతిపక్ష కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహిళల సాధికారతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడటం అనేది దురదృష్టకరమని పేర్కొన్నారు.మహిళల హక్కులను కాపాడే విషయంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అయితే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం విరుద్ధ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# మహిళల హక్కులను అడ్డుకున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా సీఎం నివాసం ముట్టడించిన బీజేపీ నాయకులు







పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించే కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బీజేఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఓటు వేయడాన్ని నిరసిస్తూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని, ముఖ్యమంత్రి నివాసం సమీపంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని బలవంతంగా అదుపులోకి తీసుకుని జియాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించడం దేశ మహిళలకు అన్యాయం అని అన్నారు. మహిళలకు 33 శాతం రాజకీయ అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును వ్యతిరేకించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచి మహిళా రిజర్వేషన్ బిల్లు మరియు నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దక్షిణ భారతంపై ప్రాంతీయ భావజాలాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు మహిళలు రాజకీయంగా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు విస్తృత అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు తెచ్చిన బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని కారణంగా చూపుతూ మహిళలు, ఎస్సీ, ఎస్టీ, యువతకు రాజకీయ అవకాశాలు రాకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ అసలు స్వభావాన్ని బయటపెడుతుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏ. గీత, బి. జ్యోతి, దినేష్ కుమార్, కె. నీరజ, కె. సారల, కవిత రెడ్డి, కుమారి, మంజుల రాణి, మోహన్, నాని ముత్త తదితరులు పాల్గొన్నారు

# ముఖ్య నాయకుల సమక్షంలో మల్కాజిగిరి మైనారిటీ కార్యకర్తల సమావేశం

## మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు,

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఆనంద్‌బాగ్‌లోని క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మైనారిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో లక్ష్మీకాంత్ రెడ్డి సారథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ విభాగం ముఖ్య నాయకులు, వివిధ డివిజన్ల ప్రెసిడెంట్లు, పార్టీ సీనియర్ నాయకులు మరియు మహిళా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రాబోయే రోజుల్లో మైనారిటీల సంక్షేమం మరియు పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.



# సవాల్ కు ప్రతి సవాల్ విసిరిన కౌన్సిలర్ ఇర్షాద్

**తాండూరు, ఏప్రిల్ 18 నీలగిరి వార్త :**

తాండూర్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 130లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై బి.ఆర్.ఎస్ పార్టీ ఫైర్ బ్రాండ్ లీడర్, సామాజిక కార్యకర్త కౌన్సిలర్ ఇర్షాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిరంగ సవాల్ విసిరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 130లో ఉన్న భూమి నిస్సందేహంగా ప్రభుత్వ భూమి అన్నారు. కొంతమంది ప్రభావశీలులు చట్టాలను తమ కాళ్ల కింద పెట్టుకుని, అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమంగా ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇది కేవలం ఆక్రమణ కాదు… ప్రజల ఆస్తిని దోచుకోవడమే" అని మండిపడ్డారు."దమ్ముంటే ఆ భూమి పట్ట భూమి అని రికార్డులతో సహా నిరూపించండని సవాల్ విసిరారు. మేము మాత్రం పక్కా ఆధారాలతో ఇది ప్రభుత్వ భూమి అని నిరూపిస్తాం" అని సూటిగా సవాల్ చేశారు.అలాగే ఈ భూమి ప్రభుత్వ భూమి అని నిరూపించే అన్ని సంబంధిత డాక్యుమెంట్స్ ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కి అధికారికంగా సమర్పించడం జరిగిందన్నారు. అయినప్పటికీ చర్యలు ఆలస్యం అవుతుండటం విచారకరం" అని తెలిపారు."ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



అవసరమైతే పీడీ యాక్ట్ (గ్రణ-ాహ్) కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడేవారిని ఏ మాత్రం ఉపేక్షించరాదని అన్నారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా చట్టం ముందు తలవంచాల్సిందే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. అదే విదంగా ఈ అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అసలు దోషులను బయటపెడతాం అన్నారు. ఎవరి ప్రమేయం ఉన్నా ప్రజల ముందు నిలబెడతామని పేర్కొన్నారు. అధికారుల సహకారం ఉన్నట్లు తేలితే వారిపైనా చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం అన్నారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చేస్తాం" అని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములు కాపాడటం మా బాధ్యత మాత్రమే కాదు… మా సంకల్పం అన్నారు. తాండూర్ పట్టణంలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే అక్కడే అడ్డుకుంటాం అని తెలిపారు. ప్రజల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదు" అని గట్టిగా హెచ్చరించారు.మేము సాక్ష్యాలతో సహా ఈ భూమి ప్రభుత్వ భూమి అని నిరూపిస్తాం,మీరు పట్ట భూమి అని నిరూపించండి ,నిజం ఎవరితో ఉందో ప్రజల ముందు బయటపడుతుందన్నారు.అక్రమాలకు ముగింపు పలికే వరకు మా పోరాటం ఆగదు" అని తెలిపారు.

# రైతులకు ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం - కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

## - డీసీఎంఎస్ లో మొక్క జొన్న కేంద్రాన్ని ప్రారంభించన మార్కెట్ కమిటి చైర్మన్లు

**తాండూరు, ఏప్రిల్ 18 నీలగిరి వార్త :**

రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని తాండూరు, బషీరాబాద్, కోట్ పల్లి మార్కెట్ కమిటిల చైర్మన్లు పట్లోళ్ల నర్సింలు, మాధవరెడ్డి, అంజయ్యలు అన్నారు.శనివారం తాండూరు డీసీఎంఎస్ కార్యాలయంలో జిల్లా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి చైర్మన్ లు పట్లోళ్ల నర్సింలు, మాధవరెడ్డి, అంజయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతులు ముక్యంగా దళాలరులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నను విక్రయించుకోవాలని సూచించారు.డీసీఎంఎస్ మేనేజర్ సలాం మాట్లాడుతూ మొక్కజొన్నకు ప్రభుత్వం రూ. 2400ల మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు మొక్క జొన్న పంట దిగుబడులు తెచ్చేముందు వ్యవసాయ శాఖ పోర్టల్లో పేరు ఉండటంతో పాటు పట్టా పాసు పుస్తకం తీసికురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు వాహనాలు సీజ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి లో గల బోట్ మెన్ సొసైటీ రీచ్ పరిధిలో అనుమతులు లేకుండా గోదావరినదిలోకి చట్టు తో బాట వెయ్యటాన్ని మైన్స్ ఏడి.ఫణి భూషణ్ రెడ్డి అడ్డుకున్నారు. బాట వేస్తున్న మిషన్ ను లారీ ని సీజ్ చేశారు.. ఈ మేరకు లారీని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ నేపథ్యం లోనే తాడిపూడి లో ని మరొక రీచ్ లో కూడా ఇటీవల అనుమతులు లేకుండా బాట వేసిన సంఘటన కూడా వెలుగు లోకి వచ్చింది. దానిపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. తాడిపూడి పరిధిలో ఎన్ని ఓపెన్ రీచ్ లున్నాయి? ఎన్ని బోట్ మేన్ సొసైటీ రీచ్ లు ఎన్ని? వున్నాయన్నది అధికారులు తేట తెల్లం చేయాల్సి ఉంది.



# లోక్ సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



కొవ్వూరు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విగిపోవడం పట్ల లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు 2023లోనే ఆమోదం పొందిన బిల్లు ను అమలు చేయకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అంటూ డిలిమిటేషన్ తో ముడిపెట్టి మభ్యపెట్టాలను కోవడం బాధాకరం అన్నరు 400సీట్లు బీజేపీ కి వస్తే రాజ్యాంగని మర్చివేష్టమంటు అప్పటి కర్ణాటక ఎంపీ అనంత హెగ్డే 2024లో పేర్కొన్నరని రాజ్యాంగం మార్చే అర్హత బీజేపీ లేదని లీబరేషన్ కాంగ్రెస్ పార్టీ అప్పుడే తెలిపామని రవిప్రకాష్ గుర్తు చేశారు రాజ్యాంగ సవరణ జరగలంటే2/3వంతు మెజారిటీ కావాలని మహిళా లకు 33%రిజర్వేషన్ అంటూ బిల్లు పెట్టి ఆపాసు పాలయారని పేర్కొన్నారు మహిళాల కొరకు బాబాసాహెబ్ అంబేద్కర్ హిందుకోడ్ బిల్లు ప్రవేశపెట్టినపుడు అది విగిపోతే న్యాయశాఖ మంత్రి పదవికి అయన రాజీనామా చేసారని ఇప్పుడు మహిళా బిల్లు విగిపోవడం పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని రవిప్రకాష్ డిమాండ్ చేశారు

## నీటి సంరక్షణే లక్ష్యంగా జలాధర జల హారతి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : భూగర్భ జలాలను పెంపొందించడం వర్షపు నీటిని సంరక్షించడం మరియు చెరువులు పునరుద్ధరణ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో జలధర జలహారతి కార్యక్రమాన్ని చేపట్టారని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని అన్నారు. కొవ్వూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కొవ్వూరు పట్టణంలో ఒకటో వార్డ్ శ్రీరామ్ కాలనీ ఎదురుగా ఉన్న వెంకయ్యమ్మ చెరువు వద్ద జలధర జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని హాజరయ్యారు మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం చెరువు పరిసరాలను పరిశుభ్రం చేశారు. సురపనేని చిన్ని మాట్లాడుతూ పారిశుద్ధ్యం మరియు నీటి సంరక్షణ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని భూగర్భ జలాలు పెంపు చెరువులు, కాలువలు పరిశుభ్రత మరియు నీటి వనరులను కాపాడుకోవడం నీటి సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం జలధర జలహారతి కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయమేనేజర్ ఎం భరత్ బాబు ఒకటో వార్డ్ మాజీ కౌన్సిలర్ బి.సత్యనారాయణ మెప్మా మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# రాజానగరం వైసిపి పరిశీలకులు గా తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ వైసిపి పరిశీలకులు గా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ నియమితులయ్యారు. శనివారం విజయవాడ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పార్టీ గెలుపుకు నిరంతరం తన వంతు ప్రయత్నం చేస్తానని రాజానగరంలోవైసిపి పార్టీ అభివృద్ధికి ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తోటరామకృష్ణ కు అభినందనలు తెలిపారు.



# విద్యార్థుల సమస్యల పై చిత్తశుద్ధిలేని డీఈఓ ని సస్పెండ్ చేయాలి..










## డీఈఓ దిష్టిబొమ్మను దహనం చేసిన ఆర్పిఎస్ఎఫ్, పిఆర్ఎస్ వై ఎఫ్ నాయకులు..

**ఎమ్మిగనూరు ఏప్రిల్10 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు విద్యార్థుల సమస్యలపై చిత్తశుద్ధి లేని డీఈవో ని సస్పెండ్ చేయాలని ఎమ్మిగనూరులో స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రీది, పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ లు డీఈఓ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ జిల్లా లోని విద్యారంగా సమస్యలు ని పరిష్కరించడం లో పూర్తి గా విఫలమయ్యారని ముఖ్యంగా కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని సమస్యలు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే వారు డీఈవో గారికి తెలియజేసే విచారణ చేయమని ఆదేశించిన కానీ డి ఈ ఓ మాత్రం పశ్చిమ ప్రాంతం సమస్యలు పట్టించుకోకుండా కేవలం తన కార్యాలయనికె పరిమితమయ్యారని ఇక్కడ సమస్యలపై ఎందుకు అంత నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థి సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్నటువంటి డిప్యూటీ డిఈఓ గారు సమస్యలపై విచారణ చేసి నివేదిక పంపించడం జరుగుతుంది కానీ డీఈవో ఆ నివేదికల ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోడాన్ని చూస్తూ ఉంటే అనుమానాలు కలుగు తున్నాయి యని వారుఅన్నారు. ఇప్పటికైనా ఆర్జెడి మరియు విద్యాశాఖ కమిషనర్ వారు స్పందించి తక్షణమే డిఈ ఓ గారి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీఈఓ పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహనాయుడు లక్ష్మన్న వెంకటేష్ అశోక్ హేమాద్రి నిఖిల్ విజయ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు౹ఇఅఇ ఏటఅనట ౹ ఇఅనఎఱ

## తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి డిలిమిటేషన్ కుట్రలు, మహిళా రిజర్వేషన్ మోసం పై కాంగ్రెస్ రిలే దీక్ష..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లో యువ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ చైర్మెన్ అయాజ్ అహ్మద్ ఖాన్ పాల్గొనీ ప్రసంగించారు .బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ దీక్ష కొనసాగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గర్వాన్ని కించపరిచే ఈ వ్యాఖ్యలు అసహ్యకరమని, ఇవి కేవలం ఒక వ్యక్తి అభిప్రాయం కాకుండా మొత్తం రాష్ట్ర ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు.డిలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన ద్వారా తెలంగాణ వంటి రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.అదేవిధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయకుండా, డిలిమిటేషన్‌తో అనుసంధానం చేసి వాయిదా వేయడం బీజేపీ ప్రభుత్వ అసలు ఉద్దేశాన్ని బయటపెడుతోందని విమర్శించారు. మహిళల సాధికారతపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీగా తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ పడబోమని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన దీక్షలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు పమితలు అందజేసి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివ రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, మైనారిటీ నాయకులు అజీమ్, డివిజన్ అధ్యక్షులు జహంగీర్, ఒబీసీ నాయకులు హరి కిషన్, బాలరాజ్ ముదిరాజ్, వంశీ,వాసు,ప్రవీణ్,రత్నాచారి,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆదిత్య బీమని, మధు, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు శ్రీదేవి, జయ, శాంత, పార్వతి, అలాగే ప్రజలు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల కమ్యూనిటీ స్థలం కబ్జా ను అడ్డుకున్న జగ్గజీవన్ సమైక్య సభ్యులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన దళితుల కమ్యూనిటీ హాల్ స్థలాన్ని సమీపం లో ఉన్న వ్యక్తి అన్యాక్రాంతం చేస్తున్న సంఘటనపై జగ్గజీవన్ సమైక్య సభ్యులు అప్రమత్తమై అడ్డుకున్నారు. సభ్యులు హాజరై కమ్యూనిటీ స్థలాన్ని కాపాడుకునే నేపథ్యం లో సరిహద్దులు నిర్ణయించుకుని కట్టడి చేసుకున్నారు. మరో సారి కమ్యూనిటీ స్థలం కబ్జాకి పాల్పడితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతామని హెచ్చరించారు. వివాహాలు, పండుగలు, శుభకార్యాలు మరియు ఇతర సామాజిక కార్య క్రమాలు నిర్వహించు కోవడానికి దళితులకు కమ్యూనిటీ హాల్ వినియోగించు కుంటామని సంఘ సభ్యులు వెల్లడించారు తాళ్లపూడి మండలం, పైడిమెట్ట దళిత కమ్యూనిటీ హాల్ ప్రాంతం కు గతం నుండి ఎన్నో సమస్యలు ఎదుర వుతున్నాయని అన్నారు. పైడిమెట్ట జగ్గజీవన్ సమైక్య సంఘం సభ్యులు, గ్రామ మాదిగ పెద్దలు ఏకమై అన్యాక్రాంతన్ని అడ్డుకుని మాదిగ కమ్యూనిటీ హాల్ చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ట గ్రామ పెద్దలు, జగ్గజీవన్ సమైఖ్య సభ్యులు, మాదిగ యువత అందరు పాల్గొన్నారు.





# సొంత స్థలం మీదికి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని బాధితుడు వేముల శ్రీనివాస్ ఆవేదన.

స్థలానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి కోర్టును ఆశ్రయించా

కొందరు నాయకులు నాపై దౌర్జన్యానికి వస్తున్నారు..

రెక్కల కష్టంపై బ్రతికే తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి.

దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదు.

25వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 18

మునగాల:తమసొంత స్థలం పైకి అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందిన నాయకులు బుర్ర పుల్లారెడ్డి, నరసింహారెడ్డి,సర్పంచ్ సురేందర్ రెడ్డి, స్టాలిన్, సుల్తాన్ లు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని కోదాడ పట్టణానికి చెందిన మెకానిక్ వేముల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. కోదాడ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సర్వేనెంబర్ 552 లో 152 గజాల స్థలం 2008లో గఫూర్ మేస్త్రి వద్ద కొనుగోలు చేశానని స్థలం డాక్యుమెంట్లను చూపించారు. గత 50 ఏళ్లుగా లింకు డాక్యుమెంట్లు తో బ్యాంకు రుణాలు కూడా తీసుకున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా తన స్థలం వెనకాల ఉన్న ఈ నాయకులు తమ ప్లాట్లకు మరింత ధర రావాలని దురుద్దేశంతో దారి పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి జెసిబిలను తెప్పించి తన స్థలంలో ఉన్న డబ్బాలను తొలగించారని వెల్లడించారు. కాగా తనకున్న ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తన స్థలం వద్దకు వచ్చేందుకు హక్కు లేదని ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ను విలేకరుల సమావేశంలో చూపించారు. మున్సిపల్ కమిషనర్ కు సైతం ఇంజక్షన్ ఆర్డర్ ను అందజేశానన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు వద్దని మున్సిపాలిటీ అనుమతితో బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని శాశ్వత కట్టడాలు చేసుకోవాలని సూచించినట్టు తెలిపారు........ గతంలో బిఆర్ఎస్ హయాంలో కబ్జాలు చేసిన వారే మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కబ్జాలకు ఒడిగాడుతున్నారు. 25 వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా వేముల శ్రీనివాస్ సొంత స్థలంపై లకారానికి చెందిన బుర్ర పుల్లారెడ్డి,నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంట ఉండి కబ్జాలకు పాల్పడ్డారని మళ్ళీ వాళ్లే ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తిరిగి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం వేముల శ్రీనివాస్ కు మద్దతుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థలానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లు ఉన్న వారి స్వార్థం కోసం రెక్కల కష్టంపై బతికే శ్రీనివాస్ ను అన్యాయం చేయాలని చూస్తున్నారని, ఈవిషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు.ప్రజా ప్రయోజనాలకు ఆ స్థలం కావాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తే ఇస్తామని తెలిపారు. దౌర్జన్యాలకు ఒడిగడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.




# కాంట్రాక్టర్ అవుతారమెత్తిన అధికార పార్టీనాయకులు.

నాసిరకంగా సీసీ పనులు.

వరికుప్పల యల్లయ్య (ఉపసర్పంచ్)

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 18



మునగాల:ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారని మునగాల మండలం సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుపల ఎల్లయ్య ఆరోపించారు. నిబంధన ప్రకారం 60% రోబో శ్యాండ్, 40 శాతం శ్యాండ్ ఉపయోగించాలి కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా సిసి రోడ్ నిర్మాణం చేపడం జరిగిందని తెలిపారు.అధికార పార్టీ నాయకులే కాంట్రాక్టర్ అవుతారమెత్తి ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గ్రామపం చాయతీ కార్యదర్శికి, పంచాయతీరాజ్ ఏఈ లకు ఫిర్యాదు చేసిన కాసులో కక్కుర్తి పడి పట్టించుకోవడంలేదని తెలిపారు. నాసిరకంగా రోడ్ల నిర్మాణ పనులు చేపడితే పగుళ్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అధికారులకు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ అండదండలతో నాసిరకంగా పనులు చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేసిన బండి రమేష్..

కూకట్ పల్లి నీలగిరి వార్త..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయ సాధనను దృష్టిలో ఉంచుకొని నేటి చిన్నారులు యువత జీవితంలో ఎదగాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఉద్బోధించారు. ఇటీవల జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని దళిత సంఘం అధ్యక్షుడు కలమూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ నర్సింగరావు, అడ్వైజర్ లక్ష్మీనారాయణ ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర కు చెందిన పుస్తకాలను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జీ బండి రమేష్ ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కులం, మతం ప్రాంతాలకు అతీతంగా అంబేద్కర్ ఆలోచనలు ఉండేవని దాన్ని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగాన్ని రాయడం జరిగిందన్నారు. అంబేద్కర్ నీ స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు రాజకీయ నాయకులు సైతం ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి ,శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్ ,ప్రసన్నకుమార్ ,నరేందర్, మధు, శేఖర్, శివ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.




# నీ మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన





వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకులి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్, డి సి ఎం స్ వారి ఆధ్వర్యంలో వికారాబాద్ డిసిఎంఎస్ కార్యాలయం ప్రాంగణంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని.ప్రారంభించిన వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ లి ఈ సందర్భంగా ప్రభుత్వం మక్కలకు మద్దతు ధర క్వింటలకు 2,400 రూపాయలు నిర్ణయించడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లో మంచి ధరకు తమ పంటను విక్రయించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ యమ్ సీ వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథం. సత్యనారాయణ , డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్గారు,, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి .రాజశేఖర్ రెడ్డి , చిగుళ్లపల్లి రమేష్ , డి సీ యమ్ యస్.మేనేజర్ సుదర్శన్ రెడ్డి, ఏ యం సి డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాయగాడి వలలో ఐటీ ఉద్యోగి: ఉద్యోగ ఆశ చూపి నిలువు దోపిడీ!

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

నిరుద్యోగుల బలహీనతలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న కిలేడీలు అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఒక యువకుడిని మాయమాటలతో నమ్మించి, ఆభరణాలతో ఉడాయించిన ఘటన షాద్‌నగర్ పట్టణంలో కలకలం రేపింది.?ఘటన వివరాల్లోకి వెళ్తే..?ఫరూఖ్ నగర్ మండలం, బూర్గుల గ్రామానికి చెందిన లింగారం నరేష్ గౌడ్ వృత్తిరీత్యా ఐటీ ఉద్యోగి. శనివారం తన సొంత గ్రామానికి వెళ్లేందుకు షాద్‌నగర్ బస్టాండ్‌లో వేచి చూస్తుండగా, ఒక గుర్తుతెలియని వ్యక్తి నరేష్‌ను సమీపించాడు. మాట కలిపి పరిచయం పెంచుకున్న ఆ దుండగుడు, ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో భారీ జీతంతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నమ్మబలికాడు.?లాడ్జికి తీసుకెళ్లి బంధీని చేసి..?ఉద్యోగం విషయమై మాట్లాడదామని నరేష్‌ను బస్టాండ్ సమీపంలోని సంగమేశ్వర లాడ్జికి తీసుకువెళ్లాడు. అక్కడ గదిలోకి వెళ్లిన తర్వాత, మాటల్లో దించి నరేష్ మెడలోని బంగారు గొలుసు, చేతికి ఉన్న మూడు ఉంగరాలను (మొత్తం సుమారు మూడున్నర తులాల బంగారం) అత్యంత చాకచక్యంగా అపహరించాడు. అనంతరం బాధితుడిని గదిలోని బాత్‌రూమ్‌లో నెట్టి, బయట గడియ పెట్టి పరారయ్యాడు.?బాధితుడు నరేష్ బాత్‌రూమ్ లోపలి నుండి గట్టిగా కేకలు వేయడంతో, అటుగా వెళ్తున్న వ్యక్తి గమనించి తలుపు తీయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ?రంగంలోకి పోలీసులు: నకిలీ ఆధార్‌తో మోసం??బాధితుడి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లాడ్జిలో బస చేసే సమయంలో నిందితుడు సమర్పించిన ఆధార్ కార్డు వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. అయితే, సదరు గుర్తింపు కార్డు నకిలీదని, పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నిందితుడు ముందస్తు ప్రణాళికతోనే ఈ మోసానికి పాల్పడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.

?సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి విలువైన వస్తువులతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా




పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# లోవ తలంపులమ్మ క్షేత్రంలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

అన్నవరం, ఏప్రిల్ 18, నీలగిరి వార్త.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ప్రభుత్వ ఆదే శాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వ హించే "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలంపులమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం భారీ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అటవీశాఖ మరియు దేవస్థాన శాఖ అధికారులు సంయుక్తంగా ఈ కార్య క్రమాన్ని చేపట్టారు.ఆలయ ప్రాంగణంలో అటవీశాఖ అధికారులు, దేవస్థాన సిబ్బంది మరియు భక్తులతో కలిసి "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయిం చారు. ఆలయ పరిసరాల్లో పడి ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు మరియు ఇతర వ్యర్థాలను సిబ్బంది స్వయంగా సంచుల్లోకి సేకరించి శుభ్రం చేశారు.కాకినాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దీప్తి స్థానిక దుకాణదారులతో మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే ముప్పును వివరించి, ఈ పుణ్యక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చి దిద్దడంలో అందరూ సహకరించాలని కోరారు.?దేవస్థాన అధికారులు మాట్లాడుతూ కొండ పైన, కింద వ్యాపారం చేసే వారందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే నిలిపివేయాలని సూచించారు. దశల వారీగా ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తామని, నిబం ధనలు అతిక్రమిస్తే దేవాదాయ మరియు అటవీ శాఖల పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎఫ్.ఆర్.ఓ శ్రీదీప్తి, తుని ఫారెస్ట్ ఆఫీసర్ శేఖర్ బాబు, ఎసెన్స్ ఫారెస్ట్ ఆఫీసర్ పట్టాభి, ఆలయ అధికా రులు, అటవీశాఖ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ పోలగాని మృతి





## నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 18:**

నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పోలగాని శ్రీనివాసరావు (57) హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు 1995లో లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పనిచేశారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది ఖమ్మం నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని ఖమ్మం నగర పరిధిలోని బోనకల్ రోడ్డులో గల ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్ లో గల ఆయన స్వగృహానికి తరలించారు. నిజాయితీకి నిబద్ధతకు పేరుగాంచిన శ్రీనివాసరావు విధుల నిర్వహణలో అటు అధికారులు మన్ననలు ఇటు ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. పోలీస్ శాఖలో ఆయన మంచి పేరు సంపాదించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎండలను సైతం లెక్కచేయకుండా తన విధులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ఈ మేరకు శ్రీనివాసరావు హైదరాబాద్ తరలించగా అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం ఉదయం ధంసలాపురంలో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

### పలువురు ప్రముఖుల నివాళులు

ట్రాఫి క్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న శ్రీనివాసరావు గౌడ్ మృతి చెందారని వార్త తెలుసుకొని పలువురు ప్రముఖులు నగర పరిధిలోని ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్స్ లోని ఆయన స్వగృహం కి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన మృతి పోలీస్ శాఖకు తీరనిలోటని ఆ శాఖ అధికారులు, గోపా సంఘ నాయకులు, తోటి ఉద్యోగులు కొనియాడారు. నిజాయితీకి మారు పేరని శ్రీనివాసరావుని ప్రశంసించారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ప్రతాపరెడ్డి, పోలీస్ శాఖ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, రిటైర్డ్ ఏవో నూతక్కి వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసిపి మల్లయ్య స్వామి గౌడ్, సీఐ రథం భాను ప్రకాష్ గౌడ్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకటేశ్వర్లు గౌడ్, గోపా సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, సీనియర్ న్యాయవాది జేఏసీ చైర్మన్ బిచ్చాల తిరుమలరావు గౌడ్, గోపా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ శరత్ గౌడ్ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ అమర గాని శ్రీనివాస్ గౌడ్ సైదులు గౌడ్ తదితరులు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన కలెక్టర్, ఎం ఎల్ ఏ, మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 29 వ డివిజన్ పోతన నగర్ ప్రాంతం లో యు ఐ డి ఎఫ్ ఒ స్టాంప్ డ్యూటీ. నిధులు రూ.825 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.187 లక్షల అంచనా వ్యయం తో కుంటి భద్రయ్య గుడి సమీపం లోగల డా.బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 11 వ డివిజన్ పరిధి పోతన రోడ్డు ప్రాంతం లో జనరల్ ఫండ్ నిధులు రూ.99.50 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు స్థానిక వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి లు పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, భద్రకాళి ఆలయ ధర్మ కర్త ఓరుగంటి పూర్ణ,మాజీ కౌన్సిలర్ బుద్ద జగన్,సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్,ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి,ఈఈ రవి కుమార్,డిఈ శ్రీకాంత్, మొజామిల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి సన్నిధిలో శ్రీశ్రీ కమలానంద భారతి స్వామి.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శనివారం ఉదయం గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామివారు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన స్వామిజీకి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, అనంతుల శ్రీనివాస్ ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలు, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ కమలానంద భారతి స్వామివారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహామండపంలో స్వామివారు భక్తులకు తమ అనుగ్రహ భాషణం అందిస్తూ యావద్భారత దేశానికి ఏకశిలా నగరం తలమానికమని విద్యారణ్యులు జన్మించిన ఈ నేలపై జన్మించడం వరంగల్ ప్రజల భాగ్యమని ప్రపంచానికి నాగరికతను నేర్పిన భారత దేశానికి వరంగల్ ఆయువుపట్టని తెలుపుతూ విదేశీయుల పాలనలో పేరు మార్చబడిన నగరాలని తమతమ నగరముల పూర్వ నామాలను పునరుద్ధరించుకుంటున్నాయని అలాగే వరంగల్ నగరాన్ని ఏకశిలా నగరంగా పేరు మార్చడానికి ప్రజలు నడుం బిగించాలని కోరారు. అనంతరం వందలాదిగా విచ్చేసిన భక్తులకు స్వామివారి హస్తముల మీదుగా ప్రసాదం అందచేశారు. హిందువులలో సమస్త వర్ణములవారిని ఆలయ బ్రహ్మోత్సవాలలో యాజమాన్యం పొందేలాగ ఆలయ అధికారులు అన్వయించడంపై తమ హర్షం వెలిబుచ్చారు. ఈశ్వరుడి సృష్టిలో ఒకరు ఎక్కువ ఒక్కడు తక్కువ కాదని విదేశీయులు చెప్పే వక్రభాష్యాలకు ఇది ఒక గుణపాఠంగా నిలుస్తుందని చెప్పారు.ఎమ్మెల్యే నాయిని సమీక్ష అనంతరం దేవాలయాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయానికి విచ్చేసి రేపటి నుండి 10 రోజుల పాటు నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తలకు ఆలయాన్ని సందర్శించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తరు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ధర్మకర్తలు గాదె శ్రవణ కుమార్ రెడ్డి, పాలడుగుల ఆంజనేయులు పర్యవేక్షకులు కాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి 32 వ డివిజన్ భగత్ సింగ్ నగర్, దాసరి వా డ అంగన్వాడి సెంటర్లలో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక పోషణ పక్షం కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సున్నా నుండి ఆరు సంవత్సరంల పిల్లల పోషణ ఆరోగ్యము మెదడు అభివృద్ధి మెరుగుపరచడంలో తల్లిదండ్రులు చురుకగా పాల్గొనేలా ప్రోత్సహించడం జరిగింది అంగన్వాడీ కేంద్రాలను ప్లే బేస్డ్ లర్నింగ్ కేంద్రాలుగా అంగన్వాడి టీచర్లు బలోపేతం చేయాలని కోరారు.అనంతరం అంగన్వాడి పిల్లలు చే స్తానికంగా లభించే వస్తువుల తో బొమ్మలు చేయించి అన్నప్రాసన అక్షరాభ్యాసము గర్భిణీ ఆహ్వానము పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎ ఎల్ ఎం కమిటీ సభ్యులు వేదవతి రాణి లలిత రుబీనా స్నేహ అంగన్వాడీ టీచర్లు శ్రీలత కళ్యాణి ఆయా కవిత తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# నగరాల్లో మిద్దె తోటలు - పచ్చదనానికి, ఆరోగ్యానికి దారి.



మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలో మిద్దె తోటల (టెర్రస్ గార్డెనింగ్) పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో, సి.డి.ఎం.ఏ ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతాల్లో మిద్దె తోటల పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పట్టణీకరణ విస్తరణతో వాతావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో దాన్ని తగ్గించేందుకు టెర్రస్ గార్డెనింగ్ను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మిద్దె తోటల పెంపకం వల్ల ఆక్సిజన్ స్థాయులు పెరగడంతో పాటు కార్బన్ మోనాక్సైడ్ వంటి హానికర వాయువులు నియంత్రణలోకి వస్తాయని తెలిపారు.ఇంటి మిద్దెపై సహజ పద్ధతుల్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని, శుద్ధమైన గాలి లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సి.డి.ఎం.ఏ ప్రత్యేకంగా హార్టికల్చర్ అధికారులను నియమించినట్లు తెలిపారు.మిద్దె తోటల నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, వాటి ప్రయోజనాలపై వరంగల్ టెర్రస్ గార్డెన్ గ్రూప్ (సిటిజీ) సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు ఔత్సాహికులకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. పట్టణాల్లో మైక్రో క్లైమేట్ మెరుగుపడి చల్లదనం పెరగడానికి కూడా ఇవి దోహదపడతాయని తెలిపారు.ఇంట్లో ఉత్పత్తి అయ్యే తడి చెత్తను కంపోస్ట్గా మార్చి మిద్దె తోటలలో ఎరువుగా వినియోగించవచ్చని, దీనివల్ల డంప్ యార్డ్పై భారం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు.పొడి చెత్తను వారంలో రెండు సార్లు మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.అనంతరం సి.డి.ఎం.ఏ నుంచి వచ్చిన హార్టికల్చర్ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా బాలసముద్రం ప్రాంతంలో సిటిజీ సభ్యురాలి ఇంటి వద్ద నిర్వహిస్తున్న మిద్దె తోటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెర్రస్ గార్డెన్ నోడల్ అధికారి హేమలత, రాష్ట్ర అర్బన్ ఫార్మింగ్ హార్టికల్చర్ అధికారి మంగ, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, ఎంహెచ్ఓ డా. రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, రిటైర్డ్ ఎఫ్ఆర్ఓ పురుషోత్తం, సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్, గోల్కొండ శ్రీనివాస్, నరేందర్, టెర్రస్ గార్డెన్ నిర్వాహకులు, ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

# యువజనోత్సవాల్లో ఎన్ఎస్-ఎస్ విద్యార్థుల ప్రతిభ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి యువజనోత్సవాల్లో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు మొదటి, ద్వితీయ బహుమతులను కైవసం చేసుకొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారి కృషిని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఇంకా ఉన్నత స్థాయిలో విజయాలు సాధించగలరని సూచించారు.వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ కూడా విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ, ఇలాంటి విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతాయని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ అధికారులైన డా. ఎస్. శ్రీదేవి, ఎ. శ్రీలత, డా. ఎన్. చందర్, డా. ఎ. రమేష్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ కూటమి దిష్టిబొమ్మ దగ్ధం.

## నిరసన తెలిపిన భారతీయ జనతా పార్టీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలేరు బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నున్న రవికుమార్ హాజరైనారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల అమలు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పై జరిగిన ఓటింగ్‌లో బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ కూటమి తీరును ఎండగడుతూలిదశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ల కలను నిజం చేసే సువర్ణావకాశం నిన్న పార్లమెంట్ ముందుకు నరేంద్ర మోడీ నేతృత్వంలో వచ్చింది. కానీ కాంగ్రెస్ పార్టీ కూటమి రాజకీయ స్వార్థం కోసం కొందరు సభ్యులు దీనికి వ్యతిరేకంగా ఓటు వేసి, దేశంలోని కోట్లాది మంది మహిళల ఆశలపై నీళ్లు చల్లారు.

చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారిని నిర్ణయాధికారంలో భాగస్వాములను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనిని వ్యతిరేకించడం అంటే మహిళా పురోగతిని, వారి రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడమే.ప్రతిపక్షాలు డీలిమిటేషన్ సాకుతో ఈ బిల్లును అడ్డుకున్నాయి. నిజానికి మహిళా రిజర్వేషన్లు పారదర్శకంగా, శాస్త్రీయంగా అమలు కావాలంటే డీలిమిటేషన్ ప్రక్రియ అవసరం. కానీ, దీనిని నెపంగా చూపి బిల్లును ఓడించడం శోచనీయం.రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ రాకుండా అడ్డుకుని, మహిళా బిల్లు వీగిపోయేలా చేశారు.మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ మాత్రమే అనుకొని మిగతా సామాన్య మహిళలకు చట్టసభల్లో వారి గొంతుక వినిపించే అవకాశం ఉండకూడదు అని కుట్రపూరితంగా ఈ బిల్లును అడ్డుకున్నారని పార్లమెంట్ సాక్షిగా మహిళల హక్కులను కాలరాసిన వారికి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన



బుద్ధి చెబుతుంది. రాజకీయ ప్రయోజనాల కంటే దేశాభివృద్ధి, మహిళా హక్కులే ముఖ్యమని వారు గుర్తించకపోవడం బాధాకరం.రేవంత్ రెడ్డి ఎంఐఎం తొత్తుగా వ్యవహరించి హైబ్రిడ్ విధానాన్ని ఉత్తరాది దక్షిణాది అనేటువంటి విభజన విధానాన్ని రెచ్చగొట్టే విధానాన్ని మానుకోవాలని మహిళలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన నువ్వు మహిళలకు రేవంత్ రెడ్డి తీరని ద్రోహం చేసిందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో నున్న రవికుమార్ పాగర్తి సుధాకర్. మండల ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన గోవిందరావు బిజెపి సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు బిజెపి నాయకులు సూరేపల్లి గ్యానరత్నం కొండా హర్షవర్ధన్ కే స్వామి దాసు ఎలిగేటి గిరి కందరబోయిన గోపి. బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ ఈసీ నెంబర్ ఎస్కే షరీఫుద్దీన్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ ఎలిగేటి వెంకటేష్ ఎస్సీ మోర్చా గుండె పొంగు క్రాంతి తోకటి నాగచారి ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడ తేజ వత్తు నాగరాజు పాలుగోన్నారు...

# మహిళా బిల్లును 131 అమెండ్మెట్ బిల్లు నీరుగర్చిన.

## కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి.

## ఇండి కూటమికి మహిళలు బుద్ధి చెబుతారు.

## డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజుప్రధాని నరేంద్ర మోదీ 33% రిజర్వేషన్లతో 'మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే. డీలిమిటేషన్ సాకుతో, పార్లమెంట్ సాక్షిగా ప్రతి రాష్ట్రంలో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా సమావేశమై ప్రతి రాష్ట్రంలో 50% సీట్లను పెంచడం వలన అందరికీ సమన్యాయం జరుగుతుంది అని అన్నారు, కానీ వారికి ఘనత వస్తుంది అనే అక్కసుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం. వారు వెంటనే మహిళా సోదరీమణులకు క్షమాపణలు చెప్పాలి డిమాండ్ చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి వెంట ప్రధాన



కార్యదర్శి వేముల అశోక్ , రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు కుండె గణేష్ , శ్రీవర్ధన్ రెడ్డి వివిధ మహిళా మోర్చ నాయకురాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా పక్షపాతి.

## వరంగల్ డిసిసి అధ్యక్షుడు మొహమ్మద్ అయుబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళ విభాగాల అధ్యక్షులను నియామకం చేయడం జరిగినది దీనిలో భాగంగా వరంగల్ జిల్లా నుండి ఎర్రబెల్లి స్వర్ణ ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది . వీరికి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ శనివారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో అభినందన సభ నిర్వహించడం జరిగినది. ఈ సభలో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను నియమించడం జరిగినది వారికి సమానంగా పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జండా మోసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా ప్రత్యేక గుర్తింపు కలిగిన ఎర్రబెల్లి స్వర్ణ ని నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి రాష్ట్ర రథసారధి మా హిష్ కుమార్ గౌడ్ కి భారతదేశ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ కి హృదయపూర్వకంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపినారు మరి ముఖ్యంగా రానున్న రోజుల్లో ఎర్రబెల్లి స్వర్ణ గారి సేవలు ఇంకా కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకోవాలని ఉపయోగించుకుంటుందని అయ్యగారు ప్రసంగించారు ఎంతోమంది కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ మహిళలను ఎర్రబెల్లి స్వర్ణ గారు గుర్తించి రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో మరియు జిల్లాస్థాయిలో పదవులు కల్పిస్తారని చెప్పి ఆశిస్తూ ఉన్నాను ఇటీవల జరుగుతున్న పరిణామాల దృష్ట్యా మహిళా బిల్లు వీగిపోవడం లిమిటేషన్ ఆగిపోవడం నిజంగా కూడా దక్షిణాది రాష్ట్రాల్లో జీవిస్తున్న మనందరికీ శుభ పరిణామం కానీ మహిళా బిల్లును రూపొందించి ఆరోజు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పి సభను ఉద్దేశించి ప్రసంగించారు. మరి ముఖ్యంగా ఏదైతే 33% ఇయాల చట్టసభల్లో మహిళలు ప్రతినిత్యం వహిస్తున్నారు దానికి కారణం ఆద్యం కాంగ్రెస్ పార్టీ ఇయ్యాల కాంగ్రెస్ పార్టీని బిజెపి దాని అనుబంధ పార్టీలు బదనం చేస్తా ఉన్నాయి ఒకే ఒక ఛాలెంజ్ విస్తృతంగా దమ్మ్ుంటే మోడీ మీ బిజెపి పార్టీలో ఒక మహిళను ప్రధాని చేయండి చూద్దాం మేము దగ్గర దగ్గర 50 ఏళ్ల క్రితమే స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ ఉక్కు మహిళను ప్రధానమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది మా పార్టీ అధ్యక్షురాలుగా సోనియాగాంధీని నియమించడం మా కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనం దమ్ముంటే మీరు ప్రధాని పదవిని మహిళకు ఇచ్చి మీ పార్టీ అధ్యక్ష పదవి మెయిల్ ఎక్కియ్యండి చూద్దాం అని అయూబ్ సవాల్ విసిరారు.





# ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన



## ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన మానవతా వైద్యుడు

## అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం మాకు ఆదర్శం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 18:**

డాక్టర్ రాజశేఖర్ గౌడ్ నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్



రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు, మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు

# విజేత హై స్కూల్ లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 18 :**




విద్యార్థుల పరీక్షలు పూర్తయి నూతన ఉత్తేజంతో ఉన్నత తరగతిలోకి వెళుతున్న సందర్భంగా నారాయణఖేడ్ విజేత హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో చదువుతూ ముందుకు సాగాలని సూచించారు.పట్టుదల, సమయపాలన, కష్టపడి చదవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్న రక్త దానం మిన్న

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 18 :**



ప్రతి ఆరోగ్యవంత వ్యక్తి రక్తదానం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్, సంగారెడ్డి,మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.ఏ ఖైసర్,సంతోష్ రావు పాటిల్ అన్నారు. శనివారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తదానం మహాదానం అని, ఇది ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన సేవ అని అన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు, శస్త్రచికిత్సలు వంటి సందర్భాల్లో రక్తం అవసరం పెరుగుతుందని, రక్త నిల్వలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు,స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి నిర్వాహకులు ప్రశంసలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆయా మండలాల ఎస్సైలు, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, బాధ్యులు రాజు, శేఖర్, యూసుఫ్ , జర్నలిస్ట్ పరమేష్, ఫయాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్తంభంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సుప్రవైసర్ నిర్మల ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజార్ నిర్మల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఐసిడీఎస్ కార్యాలయం నుంచి సొంత భవనాలు కలిగి అంగన్వాడి కేంద్రాలకు ప్యూర్ ప్యార్ మినరల్ వాటర్ సెట్ ను అంగన్వాడి టీచర్ కి ఇచ్చారు కార్యక్రమ లక్ష్యం 0-6 సంవత్సరాల పిల్లల పోషణ ఆరోగ్యం మెదడు అభివృద్ధి మెరుగుపరచడం తల్లిదండ్రులు ముఖ్యంగా సమరసికులు పిల్లల చెరుకుగా పాల్గొనేలా ప్రోత్సహించారు స్థానిక వస్తువులతో బొమ్మలు తయారు చేయడం ఆట ద్వారా అభ్యాసం ప్రాముఖ్యత జానపద కళలు పజిల్స్ చిన్ననాటకాలు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు ఇంట్లో ఆటలు కథలు పిల్లలతో ఎక్కువగా మాట్లాడితే మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుంది రోజుకు ఒక కనీసం ఒక కార్యక్రమం చిన్న వీడియోలు అప్లోడ్ చేయాలి తల్లిద ండ్రులు పాల్గొన విధంగా ప్రోత్సహించాలి ప్రగ్యం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి జన మైనార్టీ శాఖలు సమన్వయంతో కార్యక్రమం నిర్వహించాలి అని సూపర్వైజర్ నిర్మల తెలిపారు ఇచ్చుట గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక అంగన్వాడి టీచర్ నీలవ్వ ప్రభుత్వ ఉపాధ్యాయులు రవి కుమార్ తిరుపతి ఆయా గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు








# దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం--2026 సందర్భంగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. దళిత, బహుజన ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, నాయకులు మేట్ల దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్, చందుర్తి మండల అధ్యక్షులు హాసినిపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నీరటీ. కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నే నాగేష్, భరత్ తదితరులు పాల్గొని నీరటి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.



# దుంపేట అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలో దుంపేట అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గర్భిణీ, బాలింత, 0-6 పిల్లల ఆరోగ్యం విద్య పై అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ తినకుండా స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు ఆకుకూరలు, ఇంట్లో తయారు చేసిన ఆహారాలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధి మెరుగుపరచడం కొరకు బలోపేతం చేయాలి. అందులో భాగంగా తల్లులతో స్థానికంగా దొరికే వస్తువులతో ప్రీస్కూల్ కు సంబంధించిన బొమ్మలు, ఆట వస్తువులు తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ సునీత, నాగమణి, తల్లులు పాల్గొనడం జరిగింది.





# మల్యాల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఆద్వర్యంలో

## ముఖ్య అతిథిగా సర్పంచ్ మందాల శారద అబ్రహం

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పోషణ వార్డు ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ తల్లులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని మరియు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహన కల్పించారు రోజువారి భోజనంలో మల్టీ విటమిన్ ఐరన్ కాల్షియం మరియు ఆకులు ఆకుకూరలు కూరగాయలు మరియు ఆకుపచ్చని పండ్లు మరియు ఇంట్లో తయారుచేసిన మల్టీ విటమిన్ ఫుడ్స్ మరియు దానితోపాటు బెల్లం అప్పులు నువ్వులు పల్లీలు ఈ రకమైన ఫుడ్స్ తీసుకుంటూ చల్లులు ఆరోగ్యంగా ఉండాలని తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాల శారద అబ్రహం మరియు ఉపసర్పంచ్ నరేష్ పెరకవాడ స్కూల్ టీచర్ మరియు ప్రైమరీ స్కూల్ టీచర్ అంగన్వాడీ టీచర్స్ జ్యోతి మంజుల అనిత సంధ్య మరియు తల్లులు ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొనడం జరిగింది




# ఒకే రోజు 4 లక్షల విలువ గల 2 ఎల్వోసిలను మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన చెప్యాల చిన్న రాజు కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయలు, పోసానిపేట గ్రామానికి చెందిన బాసరపు నర్సు కు 1 లక్ష 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# బావుసాయి పేట అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్లో భాగంగా పోషణ పక్వాడ ప్రోగ్రాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగలక్ష్మి

## ముఖ్య అతిథిగా సర్పంచ్ షేక్ యాస్మిన్ పాషా ఉప సర్పంచ్ తిక్కల నవీన్

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ భాగంగా పోషణ పక్వాడ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు మరియు పిల్లలకు పోషకాహార ఆవశ్యకతను గురించి తల్లుల అవగాహన కలిగించడం జరిగింది. మరియు తల్లిపాల ఆవశ్యకత గురించి పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాలు ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన మూడు సంవత్సరముల ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ పాషా ఉపసర్పంచ్ తిక్కల నవీన్ పంచాయతీ సెక్రెటరీ రాధిక అంగన్వాడి టీచర్లు మాధవి కనకలక్ష్మి అంగన్వాడి ఆయాలు తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.






# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వేసవి కాలం దృష్ట్యా ఎండ తీవ్రత పెరుగుతున్నందున, బాటసారులు మరియు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మునిసిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "మానవ సేవయే మాధవ సేవగా భావించి,ఎండకాలంలో ప్రజలకు చల్లటి మంచినీరు అందించడం ఎంతో పుణ్యకార్యం. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు". చలివేంద్రం వద్ద మంచినీటిని వృథా చేయకుండా, అవసరమైనంత మేరకే వాడుకొని ఇతరులకు కూడా అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని, అందరి సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్వర్, కాళ్ళ గణేష్, వాజీద్, యునుస్, కళ్లెం సత్యం, చిట్టీ బాబు, సిద్ధిక్ పాల్గొన్నారు. అలాగే శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు భాస్కర్ శర్మ, లింబాద్రి , బంధం ప్రవీణ్, యూత్ కో-ఆర్డినేటర్ దేవునూరి శ్రీనివాస్, సందీప్, రమణ మోహన్ రావు, రామకృష్ణ, బంగారుదాస్, ప్రేమ్, నాగరాజు మరియు సూర్య తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించిన హీరోయిన్ అనన్య నాగళ్ల

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈవో భాస్కర శర్మ ఆమెకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఇక 'లీసా' సినిమా షూటింగ్‌ను కరీంనగర్‌లో పూర్తి చేసుకున్న సందర్భంగా, చిత్ర యూనిట్ సభ్యులు కూడా ఈ దర్శనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్ రెడ్డి, వీడియో గ్రాఫర్, డైరెక్టర్ జోహార్, ప్రొడ్యూసర్ చందు, అలాగే ప్రొడ్యూసర్ బీరప్ప నేని శివ పాల్గొన్నారు.




# లివర్ సమస్యలకు ఆల్కహాల్ మాత్రమే కాదు..

**లివర్ డే సందర్భంగా మెడికవర్ అవగాహన సదస్సు**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్‌తోనే వస్తాయనే అపోహ ప్రజల్లో ఉందని.. ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదని.. అనేక కారణాలతో లివర్ డ్యామేజ్ అవుతుందని మెడివకర్ వైద్యులు అన్నారు. వరల్డ్ లివర్ డేను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... రెగ్యులర్‌గా ఆల్కహాల్ సేవించడం వల్ల స్లోగా లివర్ డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. కల్తీ ఆహారం, కల్తీ నూనెల కారణంగా కూడా లివర్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కోవిడ్ తర్వాత శరీరంలో ఏ చిన్న సమస్య వచ్చినా.. చాలా మంది వెంటనే పారాసిటమాల్ మాత్రలను ఆశ్రయిస్తున్నారని.. తాత్కాలిక ఉపశమనం ఇచ్చే ఈ మందులు, చాలా మందికి రోజువారీ అలవాటుగా మారిపోతున్నాయన్నారు. పారాసిటామల్ డోస్ ఎక్కువైనా లివర్‌పై ప్రభావం చూపుతుందన్నారు. అయితే, వైద్యుల పర్యవేక్షణ లేకుండా దీర్ఘకాలంగా ఏ మందులు వాడినా ఆరోగ్యానికి హానికరమేనని సూచించారు. నిరంతర అలసట, కండరాల (క్రాంప్స్), తల తిరగడం, గుండె దడ, చేతులు లేదా కాళ్లలో మొద్దుబారటం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కడుపు ఆరోగ్యాన్ని కాపాడితే... లివర్ ఆరోగ్యాన్ని కూడా కాపాడినట్లే అన్నారు. కొన్ని క్యాన్సర్ల వల్ల కూడా లివర్ డ్యామేజి అయ్యే ప్రమాదం ఉందని, చెట్ల మందులు, పసర్లను నమ్ముకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు. వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒబెసిటీ కారణంగా ఫ్యాటిలివర్ సమస్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ప్యాటి లివర్‌కు చికిత్స సాధ్యమేనని వెల్లడించారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయవముగా లివర్ పనిచేస్తుందని... లివర్‌ను కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చున్నారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్తీషియా డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి ఆర్టీసీ ప్రాంగణంలో "ఆరైవ్ ఆలైవ్" రహదారి భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా ముగింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కామారెడ్డి జిల్లాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో "ఆరైవ్ ఆలైవ్ " (సురక్షితంగా చేరుకోండి) అనే ఇతివృత్తంతో ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రాంగణంలో ముగింపు కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్టీసీ డ్రైవర్లు నిష్ణాతులు అయినప్పటికీ అతి విశ్వాసం ప్రదర్శించకూడదని సూచించారు. రహదారి భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. మధుకర్ మాట్లాడుతూ, రహదారి భద్రత పట్ల నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అప్రమత్తత లేకపోతే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, రహదారి భద్రత విషయంలో యాజమాన్యం కట్టుబడి ఉందని, భద్రత నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ సేవలు అందించిన డ్రైవర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.






# అకాల భారీ వడగండ్ల వాన వల్ల పంట నష్టం పై రైతు వేదిక ముందు ధర్నా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గత నెల 24 వ తేదీన అకాల భారీ వర్షం వడగండ్ల వాన కురవడంతో 13 ఎకరాల వరి ధాన్యం సర్వనాశనం అయిందని, పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతులు రైతు వేదిక ముందు ధర్నా నిర్వహించారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పపోల్ల రామస్వామి మాట్లాడుతూ గత నెల 24 తేదీన భారీ వడగండ్ల వాన కురవడంతో నా భూమి మరియు నేను కౌలుకు చేసే మొత్తం 13 ఎకరాల వరి పంట వడగండ్ల వాన కురవడంతో నేను యాసంగి పండించిన వారి పంట మొత్తం నేలపాలు అయిందని తెలిపారు. వరి పంట నేలపాలు అయిన తర్వాత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో పాటు అధికారులు కూడా రావడం జరిగిందని , దాదాపు నెలరోజులు అవుతున్న వరి పంట నష్టం డబ్బులు ఇంతవరకు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 13 ఎకరాలకు పెట్టుబడి కొరకు 3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని ఎకరానికి 40 వేల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి నన్ను మా ఫ్యామిలీని ఆదుకోవాలని లేకపోతే మాకు ఆత్మహత్య శరణ్యం అన్నారు. ఇట్టి విషయం పైన వ్యవసాయ విస్తరణ అధికారిణీ లత మాట్లాడుతూ గత నెల 24 తేదీన వడ గండ్ల వాన కురవడంతో 6 వందల ఎకరాల రైతులు పంట నష్టం జరిగిందని, ముఖ్యంగా పాపోల్ల రామస్వామి మౌనిక వెంకటలక్ష్మి వారికి 13 ఎకరాల పంట నష్టం జరిగిందని ఇట్టి విషయం పైన పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు, పంట నష్ట పరిహారం రాగానే తప్పకుండా వారికి న్యాయం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పపోల్ల మౌనిక, వెంకట్ లక్ష్మీ, మణెమ్మ, భారతమ్మ , శ్యామల, స్వామి, సత్యవ్వ , మల్లవ్వ , స్రవంతి, బాల పోచవ్వ, బాబు, చంద్రం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.







# నిరుపేదలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం.

## డాక్టర్.ఎంఏ హకీమ్.

**కోటగిరి ,ఏప్రిల్ 18, నీలగిరి వార్త ప్రతినిధి.**

వడదెబ్బతో మృతిచెందిన కుటుంబాలకు పరామర్శ,ఆర్థిక సహాయం అందజేత.

నిరుపేద ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యమని,పేదలకు తోచిన విధంగా సహాయం చేస్తేనే ఎల్లప్పుడూ జీవితంలో గుర్తు ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజిక సేవ మూర్తి,డాక్టర్ ఎంఏ హకీమ్ అన్నారు. శనివారం పోతంగల్ మండల కేంద్రం లో ఆయన విస్తృతంగా పర్యటించి ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన రసూల్,సిరిగంధం లాలయ్య కుటుంబాలకు పలకరించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.ఎంఏ హకీమ్ మాట్లాడుతూ.వేసవి కాల దృశ్య మండు టెండలలో బీదవారు కడుపు తిప్పల కొరకు ఎంతో శ్రమించి ఎండతీవ్రతకు మృత్యువాత గావించడం విచారించ దగ్గ విషయమని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. రోజురోజుకు ఎండ తాపం పెరుగుతున్న తరణంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలన్నారు. ఆపదలో ఉన్న వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం తనకు ఎంతగానో సంతోషాన్ని కలిగిస్తుందని గుర్తు చేశారు. ఆయన వెంట సుదం నవీన్,పబ్బ శేఖర్,పోశట్టి,మృతుని కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.





# ఆర్థిక సహాయం అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల్ ఘనపూర్ గ్రామానికి చెందిన లోయపలి లక్ష్మి కుటుంబానికి 2,50,000 ఎల్ఓసి అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాచరెడ్డి మండల్, ఘన్పూర్ గ్రామానికి చెందిన లోయపల్లి లక్ష్మి గత ఆరు నెలలుగా గుండె నొప్పితో బాధపడుతున్నాడు ఆ విషయం కాంగ్రెస్ యూత్ నాయకులు రాజశేఖర్, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తేవగా వెంటనే స్పందించి ఆపరేషన్ నిమిత్తం కోసం 2,50,000 చెక్ ఎల్ఓసి అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు, రాజశేఖర్, రాహుల్, ఉన్నారు.



# వేపకాయలదిబ్బలో 220/33 కె.వి. విద్యుత్ ఉపకేంద్రం ఏప్రియల్ 20 ప్రారంభం కు ఏర్పాట్లు పూర్తి

## ఏపీఈపీ డీసీఎల్ ఎస్.ఈ. కే. తిలక్ కుమార్

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 18, నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ట్రాన్సమిషన్ కార్పొరేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వేపకాయలదిబ్బ (దివాన్ చెరువు పంచాయితీ, రాజానగరం మండ లం) వద్ద నిర్మించిన 220/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రాన్ని ఈ నెల 20వ తేదీ సోమవారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభించనున్నట్లు ఏపీఈపీ డీసీఎల్ ఎస్.ఈ. కే. తిలక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టి పాటి రవి కుమార్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర ఉనతర విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు విద్యుత్ లోడ్‌ను సమర్థ వంతంగా నిర్వహించే అవకాశాలు పెరుగుతాయి. అదేవిధంగా పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు కూడా ఇది ఎంతో మేలు చేయనుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికా రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని నిర్వాహకులు కోరుతున్నారు.

# కామారెడ్డి పట్టణ జర్నలిస్టులకు ఉచిత డయాబెటిక్ పరీక్షలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

కామారెడ్డి పట్టణానికి సంబంధించిన సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు మిత్రులకు తెలియజేయునది ఏమనగా కామారెడ్డి గోదాం రోడ్ లో గల శ్రీలక్ష్మీ హస్పటల్ కు సంబంధించిన ఆసుపత్రి ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తేదీ. 19-04-2026ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహిస్తారు. సోదర జర్నలిస్టులకు మంచి అవకాశం ఉచిత డయాబెటిక్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని కామారెడ్డి పట్టణ జర్నలిస్టులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. స్థలం: లిమ్రా గార్డెన్స్ కామారెడ్డి: అంతేకాకుండా డయాబెటిక్ పరీక్షలు అనంతరం జర్నలిస్టులకు ఆరోగ్య రీత్యా డాక్టర్ తో సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా డాక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని కామారెడ్డి పట్టణ జర్నలిస్టులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జర్నలిస్టులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లువారు తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**మద్యం సేవించి పట్టుపడితే గరిష్టంగా ఆరు నెలల జైలు శిక్ష తప్పదు.**

**మద్యం సేవించి పట్టుబడిన 18 మంది మందు బాబులకు జైలు శిక్షలు.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్**

సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ల లలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 20 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు ఈరోజు సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ప్రవీణ్ జైలు శిక్షలు,జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు.లి.విధించిన జైలు శిక్ష,జరిమానాల వివరాలు.1.09 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి ?4000,రూపాయల జరిమాన.2.07 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి ?5000 రూ. జరిమానా3.ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి ?50004. ఇద్దరికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయల జరిమాన.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని,



నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు.మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లిజిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు గణగోన లక్ష్మి నర్సాగౌడ్ ఌ క్రీడా ప్రతినిధులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన జిల్లా నాయకులు, కామారెడ్డి క్రీడా సంఘం అధ్యక్షులు గణగోన లక్ష్మి నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జనసేన జిల్లా నాయకులు, కామారెడ్డి క్రీడా సంఘం అధ్యక్షులు గణగోన లక్ష్మి నర్సాగౌడ్ తో పాటు క్రీడా ప్రధాన కార్యదర్శి రాంచందర్ నాయక్, కోశాధికారి మాదాస్ రాజలింగంలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల పార్టీలోకి రావడం పట్ల టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జనసేన జిల్లా నాయకులు , కామారెడ్డి క్రీడా సంఘం అధ్యక్షులు, క్యాషియర్, మాదాస్ రాజలింగం, సెక్రటరీలు పార్టీలోకి రావడం కాంగ్రెస్ బలోపేతం అవుతుందన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటిసి,ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి గారి పాలన బాగుందని అది చూసి మేం పార్టీలో జాయిన్ అవుతున్నామని తెలిపారు .రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, జమిల్, కాంగ్రెస్ నాయకులు రంగ రమేష్ గౌడ్, బల్ల శ్రీనివాస్, అరుణ్, మెహర్ బాబా గౌడ్,శ్రీకాంత్ ఉన్నారు.





# పల్లె రమేష్ గౌడ్ అందరివాడు

**బహుజన నాయకులు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిఆర్. అండ్. బి. అతిథి గృహంలో శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గ పాల్వంచ మండలం పరిధి పేట గ్రామ అంబేద్కర్ బహుజన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె రమేష్ గౌడ్ అందరి వాడనిబహుజన బిడ్డ అయిన పల్లె రమేష్ గౌడ్ పై కొంతమంది తమ స్వార్థం కోసం ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు చేసిన ఫిర్యాదును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే దళిత, బహుజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని దళిత, బహుజన సంఘాల నాయకులు హెచ్చరించారు.పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ ప్రజా సేవకుడు అని, అతడు దళితులను అవమానించే వ్యక్తి కాదన్నారు. కులమతాలకు అతీతంగా అందరితో కలసి ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిపై కొంతమంది తప్పుడు ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ఆయనపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే వారు గ్రామంలో మాట్లాడుకోవాలి తప్ప ఇలా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. తనతో రాజకీయ విభేదాలు ఉంటే గ్రామంలో చూసుకోవాలే తప్ప కొంత మందిని ఉసిగొలిపి ఇలా కేసులు పెట్టించడం తగదని ఫరీద్ పేట గ్రామంలో ప్రతీ యేటా జరిగే సీతారాముల కళ్యాణోత్సవంలో దళితులను ప్రత్యేకంగా పిలిచి బట్టలు పెట్టి పూజలో కూర్చుండబెట్టిన రమేష్ గౌడ్ పైన దళితులను కించపరిచేలా మాట్లాడాడని ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో అభివృద్ధి ఎవరి ద్వారా చేశారో గ్రామంలో నిరూపించుకోవాలని గుర్తు చేశారు ఇప్పటికైనా రమేష్ గౌడ్ పై చేసిన





ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని లేనియెడల తమ ఇండ్లను ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. అనంతరం ఏఎస్పి చైతన్య రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

# ఈ నెల 20 నుండి 'వెల్ఫేర్ వీక్' విజయవంతం చేయాలని సీఎస్ రామకృష్ణ ఆదేశం


కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిర:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న "వెల్ఫేర్ వీక్" (సంక్షేమ వారం) కార్యక్రమాన్ని జిల్లాలో6 విజయవంతం చేయాలనిజే రాష్ట్ర ముఖ్య కార్యదర్శి (జూ) రామకృష్ణ ఆదేశించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.సౌకర్యాల మెరుగుదల: జిల్లాలోనిఅన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్, శానిటేషన్ సదుపాయాలను మెరుగుపరచాలి. ఏవైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే పూర్తి చేయాలి.విద్యార్థుల వికాసం: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు 'టాలెంట్ ఫెస్ట్' నిర్వహించాలి. వీటితో పాటు సమ్మర్ క్యాంప్‌లు, స్పోర్ట్స్, గేమ్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు చేపట్టాలి.తల్లిదండ్రుల భాగస్వామ్యం: హాస్టల్స్ మరియు గురుకుల పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్ మీటింగ్స్ (ూువీ) ఏర్పాటు చేసి, విద్యార్థుల చదువు, ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలి.బడి బాట: విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వ్చేలా ప్రోత్సహించడానికి 'బడి బాట' కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలి.సంక్షేమ వారం సందర్భంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కామారెడ్డి అదనపు కలెక్టర్లు విక్టర్, ము మోహన్, ఆర్డీఓలు ఎన్.వి. గిరి, ప్రభాకర్, జిల్లా సంక్షేమ అధికారులు మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.





# మృత్యువు అంచున ఉన్నవారి ప్రాణాలను కాపాడిన 'ఖాకీ హీరోలు'







**పోలీసుల సాహసానికి ఎస్పీ ప్రశంసలు**

**సాహసం... సమయస్ఫూర్తి... మానవతా దృక్పథం -- విధిలో మెరిసిన కామారెడ్డి పోలీసులు**

**ఉరి నుంచి ప్రాణం... ట్యాంక్‌పై నుంచి రక్షణ... ఖాకీ సాహస గాథలు**

**విధి నిర్వహణలో శభాష్ అనిపించుకున్న పోలీస్ సిబ్బంది -- అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రదర్శించిన అప్రమత్తత, సాహసం, మానవతా దృక్పథాన్ని గుర్తించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనల్లో పోలీసులు చూపిన సమయస్ఫూర్తి బాధితులను కాపాడటంతో పాటు, నేరాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించారు.1. ఉరి వేసుకుని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని కాపాడిన బాన్సువాడ పోలీసులుబాన్సువాడ పట్టణంలో ఆస్తి తగాదాల కారణంగా మనస్తాపంతో ఉరివేసుకున్న రంగరి వెంకటి అనే వ్యక్తిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది పిసి డి. నవీన్, హోంగార్డ్ రాములు 'డయల్ 100' ద్వారా సమాచారం అందగానే వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని, గడియ పెట్టిన తలుపులు పగలగొట్టి కొన ఊపిరితో ఉన్న బాధితుడిని కాపాడి పునర్జన్మనిచ్చారు.2. వాటర్ ట్యాంక్‌పై ఆత్మహత్యాయత్నం, కాపాడిన రాజంపేట పోలీస్ సిబ్బందిరాజంపేట మండలం బసవన్నపల్లి గ్రామంలో ఒక వ్యక్తి వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించగా, పెట్రోలింగ్ సిబ్బంది కానిస్టేబుల్ జె. శ్రీనివాస్, హోంగార్డ్ రాజిరెడ్డి సాహసోపేతంగా ఌ చాకచక్యంగా వ్యవహరించి ట్యాంక్‌పైకి ఎక్కి అతడిని క్షేమంగా కిందకు దించారు.3. అర్ధరాత్రి చెరువు వద్ద ఆత్మహత్యాయత్నం భగ్నం చేసిన సదాశివనగర్ పోలీసులు సదాశివనగర్ మండలం టెక్రియాల్ చెరువు వద్ద అర్ధరాత్రి సమయంలో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది పి.సి. వినయ్ రెడ్డి, హోంగార్డ్ మురళి, ఏఆర్‌హెచ్‌సీ శ్రీనివాస్ సమయస్ఫూర్తితో స్పందించి కాపాడారు. బాధితుడితో సున్నితంగా మాట్లాడి ప్రాణాపాయం నుండి బయటపడేలా చేశారు.4. అక్రమ రేషన్ బియ్యం రవాణాపై రామారెడ్డి పోలీసుల మెరుపు దాడిరామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టి సుమారు 8 క్వింటాళ్ల బియ్యాన్ని చాకచక్యంగా వ్యవహరించి కానిస్టేబుల్ చందర్, హోంగార్డ్ కైలాష్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.5. గస్తీలో అప్రమత్తత -- దొంగను పట్టుకున్న కామారెడ్డి పట్టణ పోలీసులుకామారెడ్డి పట్టణంలో బీట్ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాబయ్య, హోంగార్డ్ లింబాద్రి అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు గత నేర చరిత్ర కలిగి ఉన్నాడు. తద్వారా జరగబోయే నేరాలను అడ్డుకున్నారు. వారి నిబద్ధతను గుర్తించిన ఎస్పీ నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ --"మానవ ప్రాణం అత్యంత విలువైనది. క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయి. సమస్య ఏదైనా సరే, ఆత్మహత్య దానికి పరిష్కారం కాదు. ఒత్తిడిలో ఉన్నవారు పోలీసుల సహాయం తీసుకోవాలి. 'డయల్ 100' సేవలను వినియోగించుకోవడం ద్వారా పోలీసుల సేవలను అతి త్వరగా పొదవచ్చు" అని సూచించారు.విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేసిన సిబ్బంది నిజమైన 'ఖాకీ హీరోలు' అని కొనియాడిన ఎస్పీ, నేర నియంత్రణతో పాటు ప్రాణరక్షణలో చూపిన మానవతా దృక్పథమే పోలీసు శాఖకు గౌరవాన్ని మరింత పెంచుతుంది. అలాగే, బాధ్యతాయుతంగా పనిచేసే ప్రతి పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రశంసనీయంగా ఉంటుందని , ప్రజల భద్రత కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.